# పాఠశాలల బలోపేతానికి సర్పంచులు నడుం బిగించాలి

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వర్ధన్నపేట/మే 13(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని, విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిలుపునిచ్చారు. బుధవారం వర్ధన్నపేట మున్సిపాలిటీ కౌన్సిల్ హాల్‌లో నియోజకవర్గ పరిధిలోని సర్పంచులకు పాఠశాల విద్యా కార్యక్రమాలపై నిర్వహించిన ఒకరోజు అవగాహన సదస్సుకు (వర్క్‌షాప్) ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజాప్రతినిధులను కోరారు.
కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రభుత్వ బడులను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, సర్పంచులు సమన్వయంతో పని చేయాలన్నారు. వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ సారంగపాణి, ఏఎంసీ చైర్మన్ వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ రాజేష్ కన్నా మాట్లాడుతూ విద్యాశాఖకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, ఆర్డీవో సుమ పాఠశాలల్లో అమలవుతున్న విద్యా పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు విజయసాగర్, వెంకటస్వామి, శ్రీనివాస్, ఎంపీడీవోలు వెంకటరమణ, కిషన్, శంకర్, ఎంఈఓలు శ్రీధర్, శ్రీనివాస్,



బిక్షపతితో పాటు నియోజకవర్గంలోని మూడు మండలాల సర్పంచులు, విద్యాశాఖ సిబ్బంది, రిసోర్స్ పర్సన్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# నల్లబెల్లికి ఆర్టీసీ బస్సు సర్వీసులను పునరుద్ధరించాలి

**అధికారులకు వినతిపత్రం అందజేసిన దళిత రత్న అవార్డు గ్రహీత, ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు బిర్రు మహేందర్ మాదిగ, నాయకులు**

**వర్ధన్నపేట/మే 13(జర్నలిస్ట్ వార్త)!** మండలంలోని నల్లబెల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీసులను యథావిధిగా నడపాలని కోరుతూ బుధవారం ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఆర్టీసీ అధికారులను కలిసి విన్నవించారు. గత కొద్ది రోజులుగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులను వివరిస్తూ ఆర్టీసీ సూపరింటెండెంట్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కుదించిన ట్రిప్పులతో ప్రయాణికుల అవస్థలు బొల్లిగుంట గ్రామంలో ప్రస్తుతం సిసి రోడ్డు పనులు జరుగుతుండటంతో నల్లబెల్లి వైపు వచ్చే బస్సుల రాకపోకలకు ఆటంకం ఏర్పడిందని నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గత ఐదు రోజులుగా ఈ మార్గంలో నడవాల్సిన ఐదు బస్సు ట్రిప్పులను కేవలం మూడుకు కుదించారని, దీనివల్ల విద్యార్థులు, ఉద్యోగులు, కూలీలు గమ్యస్థానాలకు చేరుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా బస్సులు సకాలంలో రాకపోవడంతో గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత, ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు బీరు



మహేందర్ మాదిగ మాట్లాడుతూ బొల్లిగుంటలో పనులు పూర్తయ్యే వరకు ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాన్ని అన్వేషించాలని కోరారు. ప్రజల సౌకర్యార్థం వయా పంతిని గ్రామం మీదుగా బస్సులను యథావిధిగా నడపాలని డిమాండ్ చేశారు. డిపో మేనేజర్ అందుబాటులో లేకపోవడంతో సూపరింటెండెంట్‌ను కలిసి సమస్య తీవ్రతను వివరించినట్లు తెలిపారు.
నాయకుల విన్నపంపై స్పందించిన ఆర్టీసీ అధికారులు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రత్యామ్నాయ మార్గం ద్వారా బస్సులను నడిపేందుకు



చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చూస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ సొసైటీ డైరెక్టర్ మల్యాల దేవేందర్, గ్రామ వార్డు సభ్యులు గోలి సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కావేరీ సీడ్స్ అధినేత భాస్కర్‌రావు సొంత నిధులతో బోర్లు

**సర్పంచ్ విజ్ఞప్తికి వెంటనే స్పందించిన కావేరీ సీడ్స్ చైర్మన్**

**భీమదేవరపల్లి/ఏప్రిల్13 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి కావేరీ సీడ్స్ అధినేత గుండవరం వెంకట భాస్కర్ రావు తన సొంత నిధులను కేటాయించి సహాయం అందించారు. గత 20 రోజుల క్రితం గ్రామంలో రెండు బోర్లు వేయించగా, బుధవారం రోజున ఆ రెండు బోర్లకు కొత్త మోటార్లు బిగించారు. భాస్కర్ రావు ఆదేశాల మేరకు కావేరీ సీడ్స్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్‌కుమార్, ఉపసర్పంచ్ బోడిగే శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి గుడికంధుల మధు, వార్డ్ సభ్యులు బొల్లంపల్లి షెడ్రెక్, సంగ అయిలయ్య, కాసనగోట్టు సాయిరాం, మంద పద్మ,



ములుగు కవితతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు. ఎస్సీ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర నీటి సమస్యలను గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్‌కుమార్, కావేరీ సీడ్స్ చైర్మన్ గుండవరం వెంకట భాస్కర్ రావు దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఆయన అక్కడ కొత్త బోరు వేయించి, దానికి అవసరమైన కొత్త మోటార్‌తో పాటు ఇతర సామగ్రిని కూడా తన సొంత నిధులతో అందించారు.



అదేవిధంగా మరో బోర్‌ను ఫ్రెష్ చేయించారు. గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి ముందుకు వచ్చి సహాయం చేసిన గుండవరం వెంకట భాస్కర్ రావుకు గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కుట్ర రాజకీయాలతో బీజేపీని అడ్డుకోలేరు

## : పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్

**భీమదేవరపల్లి/ఏప్రిల్13 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ బీఆర్ఎస్ నాయకులపై తీవ్ర విమర్శలు చేశారు. మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలపై స్పందించని బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుటుంబాన్ని రాజకీయంగా టార్గెట్



చేస్తున్నారని ఆరోపించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై బీజేపీ నిరంతరం పోరాటం చేస్తోందని, అందుకే కక్షపూరిత రాజకీయాలతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్ని కుట్రలు చేసినా నిజం, న్యాయం



గెలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ నాయకుల అవినీతి, భూ కబ్జాలను ప్రజలకు వివరించి రాజకీయంగా తిప్పికొడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో దొంగల కొమురయ్య, బొజ్జపురి పృథ్వీరాజ్, దొంగల రణప్రతాప్, లక్కీరెడ్డి మల్లారెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**బయ్యారం/,మే 13.(జర్నలిస్ట్ వార్త)**బయ్యారం మండల కేంద్రానికి చెందిన ముదిరెడ్డి ఉపేందర్ రెడ్డి మేనకోడలు,గడ్డం రవీందర్ రెడ్డి,కవిత కుమార్తె కీర్తి రెడ్డి, రామసహాయం వినయ్ రెడ్డి వివాహ వేడుక గంధంపల్లి గ్రామపంచాయతీలోని వెనిగల్ల జగ్గయ్య ప్రజా కళ్యాణ మండపంలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు రేలా ఆగిరెడ్డి,మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్,మాజీ జిల్లా కార్యదర్శి ములుకురి వీరారెడ్డి,బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తగిర సత్తిరెడ్డి,నందగిరి భద్రయ్య,తుపాకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం

## -సూరం సుధాకర్ రెడ్డి

**బయ్యారం/,మే 13.(జర్నలిస్ట్ వార్త)** దేశవ్యాప్తంగా దాదాపు 22 లక్షల మంది విద్యార్థులు హాజరైన నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన ప్రశ్నాపత్రాల లీకేజీ అత్యంత ఆందోళనకరమని బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరం సుధాకర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే సుమారు 71 వేల మంది విద్యార్థులు ఎంతో కష్టపడి, భవిష్యత్తుపై ఆశలు పెట్టుకుని నీట్ పరీక్ష రాశారని, అలాంటి కీలక పరీక్షలో అవకతవకలు చోటుచేసుకోవడం విద్యార్థులు, తల్లిదండ్రుల నమ్మకాన్ని దెబ్బతీసిందని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ వైఫల్యాల వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న పరీక్షలను సక్రమంగా నిర్వహించలేని దద్దమ్మ ప్రభుత్వం కేంద్రంలో



ఉండడం దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును కాపాడడంలో పారదర్శకమైన పరీక్షా వ్యవస్థను నిర్వహించడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ప్రశ్నాపత్రాల లీకేజీ ఆరోపణలు దేశ విద్యా వ్యవస్థ పరువును దిగజార్చాయని, ఈ పరిస్థితి కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటని విమర్శించారు. ఈ సంక్షోభానికి పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వమే వహించాలని డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీకి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలు రాసిన విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సుధాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# కుక్కల రాజేందర్ పార్థివదేహానికి కాంగ్రెస్ నేతల నివాళి



**వర్ధన్నపేట/ మే 13(జర్నలిస్ట్ వార్త);**జనగామ జిల్లా జాఫర్‌గఢ్ మండల కేంద్రానికి చెందిన కుక్కల రాజేందర్ మృతి చెందడంతో, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు బుధవారం ఆయన నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం, ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య రాజేందర్ భౌతికదేహాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజేందర్ మృతి ఆ కుటుంబానికి తీరని లోటని, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుడు ఒగ్గు మాధవి సోదరుడని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్, ఈగ దామోదర్, మరుపట్ల సాయికుమార్ తదితర కాంగ్రెస్ ముఖ్య నేతలు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి

**రాయపర్తి/మే 13(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని ఊకల్ గ్రామ పంచాయితీ పరిధిలోని బాలాజీ తండా లోని మద్రి తండా లో బుధవారం విద్యుత్ ఘాతం తో ఎద్దు మృతి చెందింది. మద్రి తండాకు చెందిన రైతు బానోత్ వెంకన్న తన దుక్కి తెద్దులను మేత కొరకు పొలం వద్ద విడిచి వెళ్ళాడు. మేత మేసుకుంటూ ఒక ఎద్దు అక్కడే ఉన్న ట్రాన్స్ ఫార్మర్ దగ్గరకు వెళ్లి



విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందిందనట్లు తెలిపారు. ఎద్దు విలువ సుమారు ఒక లక్ష రూపాయలు ఉంటుందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని రైతు కోరారు.

# గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాం

**రాష్ట్ర బిసి మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**అదనపు తరగతి గదులు, మౌలిక సదుపాయాలకు రూ.101.52 లక్షలు**

**వంగరలో పీవీ విజ్ఞాన వేదిక పార్క్ పరిశీలన**



**భీమదేవరపల్లి/ఏప్రిల్13 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వగ్రామం వంగరలో నిర్మాణంలో ఉన్న పీవీ విజ్ఞాన వేదిక పార్క్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఫోటో గ్యాలరీ, కాన్ఫరెన్స్ హాల్‌తో పాటు ఇతర పెండింగ్ పనుల పురోగతిని సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేసేందుకు అవసరమైన మరిన్ని నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. పీవీ మెమోరియల్‌ను త్వరితగతిన పూర్తి చేసి వచ్చే నెలలో జరగనున్న పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఇదే ప్రాంతంలో నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. అలాగే వంగరలో నవోదయ విద్యాలయం ప్రతిపాదనలను కూడా పూర్తి చేసి, ఈ ప్రాంతంలో విద్యా వ్యవస్థను మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం భీమదేవరపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో రూ.101.052 లక్షల వ్యయంతో అదనపు తరగతి గదులు, మౌలిక సదుపాయాల





అభివృద్ధి పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఛాహత్ బాజ్ పాయ్, అడిషనల్ కలెక్టర్ రవి, డీఈవో గిరిరాజ్ గౌడ్ తో పాటు ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు

# పెళ్లి పేరుతో మోసం యువతిపై లైంగిక దాడి నిందితుడి అరెస్ట్

**గీసుగొండ/మే 13(జర్నలిస్ట్ వార్త):** ప్రేమ పేరుతో నమ్మించి, పెళ్లి చేసుకుంటానని మోసం చేసి యువతిపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిని గీసుగొండ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. సి.ఐ తెలిపిన వివరాల ప్రకారం. వరంగల్ జిల్లా మనుగొండ గ్రామానికి చెందిన తుప్పరి ఉదయ్ శంకర్ (29) అనే యువకుడు, బాధితురాలితో పదో తరగతి నుంచే పరిచయం పెంచుకున్నాడు. ఆమెను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి పలుమార్లు లొంగదీసుకున్నాడు. వివాహం గురించి బాధితురాలు నిలదీయగా, వారిద్దరి ఫొటోలను సోషల్ మీడియాలో పెడతానని, కుటుంబ సభ్యులను



చంపుతానని బెదిరింపులకు గురిచేశాడు. గత నెల 24న నిందితుడు బాధితురాలి ఇంట్లోకి చొరబడగా స్థానికులు పట్టుకున్నారు. ఆ సమయంలోనూ పెళ్లి చేసుకుంటానని నమ్మించిన నిందితుడు. మరుసటి రోజు బాధితురాలి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు నిందితుడి ఇంటికి వెళ్లగా తన తండ్రి సమ్మయ్య, అక్క అన్నపూర్ణలతో కలిసి వారిని దూషించి పంపించివేశాడు. దీంతో బాధితురాలు గీసుగొండ పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసిన పోలీసులు, పరారీలో ఉన్న ఉదయ్ శంకర్‌ను బుధవారం సాయంత్రం ఊకల్లు క్రాస్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

# నాసిరకం బ్రిడ్జి నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

**కాంట్రాక్టర్, అధికారులపై కఠిన చర్యలు కోరిన ఆధార్ పార్టీ నేతలు**





**కొత్తగూడెం/, మే 13 (జర్నలిస్ట్ వార్త):** కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన బ్రిడ్జి ఏడాది గడవకముందే కుంగిపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని, నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్‌తో పాటు సంబంధిత అధికారులపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం భద్రాచలం సమీపంలోని సారపాక వద్ద కుంగిపోయిన ప్రధాన బ్రిడ్జిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రిడ్జి దెబ్బతిన్న ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం భారీ నిధులు మంజూరు చేసినప్పటికీ పనుల్లో నాణ్యత పాటించకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏడాది కూడా పూర్తికాకముందే బ్రిడ్జి కుంగిపోవడం నిర్మాణ పనుల నాసిరకతను బహిర్గతం చేస్తోందని విమర్శించారు. ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కాంట్రాక్టర్, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే ఆధార్ పార్టీ ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఆధార్ పార్టీ నాయకులు పూకే ముత్తయ్య దొర, బోడికల ప్రేమ్ దయాల్, మాలోత్ శ్యామలాల్ నాయక్, కుక్కల నాగేశ్వరరావు గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ వాలీబాల్ జట్టుకు గోవిందరెడ్డి సూచనలు

**ప్రతిభను మరింత మెరుగుపర్చుకోవాలని హితవు**

**తల్లాడ, /మే 13 (జర్నలిస్ట్ వార్త):** తల్లాడ వాలీబాల్ జట్టులో మంచి ప్రతిభ, నైపుణ్యం ఉన్న క్రీడాకారులు ఉన్నారని, అదే స్ఫూర్తి, అంకితభావంతో ముందుకు సాగితే భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో గుర్తింపు సాధించగలరని వాలీబాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గోవిందరెడ్డి అన్నారు. బుధవారం తల్లాడలో నిర్వహించిన సమావేశంలో ఆయన జట్టు సభ్యులకు ఆటలో ప్రదర్శించాల్సిన నైపుణ్యాలు, మెలకువలు, పాటించాల్సిన క్రమశిక్షణ అంశాలపై వివరంగా సూచనలు చేశారు. ఆటగాళ్లలో ఉన్న ప్రతిభను సరైన దిశలో మలుచుకుంటే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు.




భవిష్యత్తులో తల్లాడ వాలీబాల్ క్లబ్ రాష్ట్రస్థాయిలో మరింత గుర్తింపు పొందేందుకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా తల్లాడ వాలీబాల్ క్లబ్ అధ్యక్షుడు ధరావత్ కృష్ణతో పాటు క్లబ్ సభ్యులు గోవిందరెడ్డిని శాలువాతో సన్మానించి బోకే అందజేశారు.

జట్టు అభివృద్ధికి సభ్యులందరూ సమిష్టిగా కృషి చేస్తున్నారని, వాలీబాల్‌కు సంబంధించిన ప్రతి అంశాన్ని పరస్పరం పంచుకుంటూ క్లబ్ ఉన్నతికి తోడ్పడుతున్నారని నిర్వాహకులు తెలిపారు. జట్టు సభ్యుల సహకారం, ప్రోత్సాహం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్టేట్ ప్లేయర్ గోపాల్ రెడ్డి, ధరావత్ కృష్ణ, జివిఆర్, చల్లా వెంకట్, పెరికే శ్రీను, షేక్ మెహరాజ్, తోట సంపత్, సురేష్, మనోజ్, అక్షయ్, అరుణ్, రవితేజ, యాసీన్ పాషా, దాదా, నాగ, హరిదీప్, కార్తీక్, చిన్న కోటారెడ్డి, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మార్నేని రవీందర్ రావు



**వరంగల్/ మే 13(జర్నలిస్ట్ వార్త);** వరంగల్ జిల్లాలోని పలు వివాహ వేడుకలకు మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు బుధవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వంచనగిరి గ్రామంలో జరిగిన కొల్లూరి సుమలత-రవీందర్ దంపతుల కుమార్తె రక్షిత, రాజేష్ వివాహ వేడుకలో ఆయన పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హంటర్ రోడ్డులోని పీఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన అయినవోలుకు చెందిన బరిగెల కవిత-నాగయ్య కుమారుడు క్రాంతి కుమార్, అక్షితల వివాహానికి హాజరై వధూవరులను దీవించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ ఉపసర్పంచ్ బరిగెల భాస్కర్, మాజీ సర్పంచ్ జన్ను కుమార్ స్వామి, సునీల్, జెన్నీ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించకపోవడం వల్ల వ్యక్తి మృతి...!

**బయ్యారం/,మే 13.(జర్నలిస్ట్ వార్త)**



పోలీసులు పదే పదే ద్విచక్ర వాహన ప్రయాణంలో తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని చెబుతున్న వాహనదారులు పట్టించుకోవడం లేదు. మహబూబాబాద్ నుండి ఇల్లందు వెళ్లే హైవే రోడ్డుపై బుధవారం ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తి ట్రాక్టర్ ను ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణాలు కాపాడుకునేవాడు. కేవలం హెల్మెట్ లేకపోవడం వల్లే సదరు వ్యక్తి తలకి బలమైన గాయం అయి మృతి చెందాడు. జిల్లాలో ఎస్పీ శబరిష్ ఆధ్వర్యంలో అనేక అవగాహన సదస్సు లు నిర్వహిస్తున్న వాహనదారుల నిర్లక్ష్యం వల్ల ద్విచక్ర వాహన ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ ప్రమాదాల్లో 45 శాతం పైగా మరణాలు హెల్మెట్ ధరించకపోవడం వల్లే సంభవిస్తున్నాయాని పోలీస్ శాఖ వారు చెబుతున్నారు. హెల్మెట్ ధరిస్తే ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాపాయం నుండి 70 శాతం మంది తప్పించుకోవచ్చని పోలీసులు తెలుపుతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో 70 శాతం మరణాలు తలకు దెబ్బ తగలడం వల్లే జరుగుతున్నాయి. రోడ్డుపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారుడు తప్పకుండ హెల్మెట్ ధరించాలని పోలీసులు వాహనదారులకు విజ్ఞప్తి చేస్తున్నారు..ద

## ఉపసర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు, మీడియా ప్రతినిధులు



**ఎల్కతుర్తి,/ మే 13 (జర్నలిస్ట్ వార్త):** ఎల్కతుర్తి గ్రామ ఉపసర్పంచ్ గొడిశాల తిరుమలరాజు మామ కాసగోని సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పలువురు నాయకులు, మీడియా ప్రతినిధులు పరామర్శించారు. మంగళవారం యువ కాంగ్రెస్ నాయకుడు గోడిశాల అర్జున్ గౌడ్, ఆంధ్రప్రభ సీనియర్ జర్నలిస్ట్ జనగాని ప్రవీణ్ గౌడ్, గౌడ సంఘం నాయకుడు జనగాని రాజు గౌడ్ కలిసి బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. భగవంతుడు ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## మొక్కజొన్న,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**రాయపర్తి/మే 13(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, జాంబవ రైతు ఉత్పత్తి దారుల సేవ కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం సందర్శించి



పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో రైతులకు అందిస్తున్న సౌకర్యాలు, ధాన్యం కొనుగోలు ప్రక్రియ, తేమ శాతం పరీక్షలు, గన్నీ బ్యాగుల లభ్యత, ధాన్యం నిల్వలు, రవాణా ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో ధాన్యం కొనుగోలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు చెల్లింపులు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రాల్లో తాగునీరు, నీడ, కూర్చునే సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్డీవో సుమ , తాసిల్దార్ శ్రీనివాస్, డి సి ఎస్ ఓ కిష్టయ్య, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, ఎంపీడీఓ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

